క్లుప్తంగా

అగ్ని ప్రమాదాలపై అవగాహన

హుజూర్‌నగర్ : రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని అగ్ని ప్రమాదాలు, నివారణ చర్యలపై శుక్రవారం పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాస్ లీకేజీ, ఫైర్ ఎక్విప్‌మెంట్ వాడకంపై హాస్పిటల్ సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి బాబాషర్ఫుద్దీన్, సిబ్బంది పి.విజయ్‌కుమార్, మసూద్, వెంకటేశ్వర్లు, సైదులు, సూర్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించాలి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని ఉస్మానియా మసీదులో సౌకర్యాలు కల్పించాలని కోరుతూ పలువురు ముస్లింలు శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మసీదులో తాగు నీరు లేక ఉపవాసదారులు ఇబ్బందులు పడుతున్నారని, మండుటెండలో కాళ్లు కాలుతున్నా వక్ఫ్‌బోర్డు అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

పుస్తక పఠనంతో మేధాశక్తి మెరుగు


పుస్తకాలు ఆవిష్కరిస్తున్న సుబ్బారావు, తదితరులు

కోదాడరూరల్ : పుస్తక పఠనంతో మేధాశక్తి మెరుగవుతుందని ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని తమ్మరలో కోమటి కృష్ణయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా పలు పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు సామినేని నరేష్, సామినేని ప్రమీల, నిర్వాహకులు కోమటి కృష్ణయ్య, ట్రస్ట్ అధ్యక్షుడు కోమటి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, రమేష్, జనార్దన్, నారాయణ, అనంతరాములు, రంగాచార్యులు, జగన్నాథచార్యులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

చిలుకూరు : మండలంలోని బేతవోలులో వీర్ల దేవి చెరువు పక్కన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహేంద్రస్వామి నూతన ఆలయ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ గౌరవ సలహాదారు అక్కినపల్లి జానకీరామాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు అబ్బనపూరి చారి, నిర్మాణ కమిటీ అధ్యక్షుడు జిల్లోజు రవి, గ్రామపెద్దలు రెమిడాల ఆనందరావు, వంగూరు రమేష్, రాము, బత్తిని గోపి, వట్టికూటి రమేష్, తాళ్లూరి శ్రీనివాస్, పవన్, వెంకటేశ్వరు తదితరులు పాల్గొన్నారు.

మజీద్ కమిటీ ఎన్నిక

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని లింగగిరిలో గల మజ్జిదే కౌసర్‌కు ముస్లిం మత పెద్దల సమక్షంలో మజీద్ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఇస్మాయిల్, కమిటీ సభ్యులుగా షేక్ సోంద్ సాబ్, షేక్ నాగుల్‌మీరా, సుహాని, ఖాసీం, షంషుద్దీన్, జానీసాబ్, నాగుల్, ఖాజామియాలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మహమ్మద్, మునీర్, నిజాముద్దీన్, అబ్దుల్‌నబీ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా స్వామివారి ఊరేగింపు

నడిగూడెం : మండల పరిధిలోని సిరిపురం శ్రీ కోదండరామస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం శ్రీ సీతారాములస్వామిని గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం చక్రధరాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు ఇవ్వాలని యువకుల ఆందోళన


పరిశ్రమ ఎదుట ఆందోళన చేస్తున్న యువకులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ పలువురు యువకులు చింతలపాలెం శివారులోని అంజనీ సిమెంట్ పరిశ్రమ వద్ద శుక్రవారం ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న కోదాడ రూరల్ సీఐ పీఎస్‌డీ ప్రసాద్, ఎస్‌ఐ కృష్ణారెడ్డి అక్కడకు చేరుకుని ఆందోళనకారులకు సర్దిజెప్పి ఆందోళన విరమింపజేశారు.

సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ : వేసవి కాలం కోళ్లకు వచ్చే కొక్కెర వ్యాధి టీకాలను కోళ్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వేపలసింగారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మండల పశువైద్యాధికారి డాక్టర్ కె.శ్రీనివాసరెడ్డితో కలిసి ఆమె 0 నుంచి 45 రోజుల వయస్సు కలిగిన కోడి పిల్లలకు కంటిలో, ముక్కులో చుక్కల మందు, ఆపై వయస్సు కలిగిన కోళ్లకు టీకాలు వేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కోళ్ల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

టూరిస్టులా వస్తున్న ఎంపీ ఉత్తమ్

- ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి


నేరేడుచర్ల : ప్రమాణస్వీకార కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

నేరేడుచర్ల : ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్ నియోజకవర్గానికి టూరిస్ట్‌గా వచ్చి వెళ్తున్నారే తప్పా అక్కడి సమస్యల పరిష్కారానికి ఆయన ఏనాడు దృష్టి సారించలేదని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ ఆరోపించారు. ఆ ప్రాంతానికి ఆయన చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాంగడ్ల శ్రీధర్‌తో పాటు డైరెక్టర్ల ప్రమాణస్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం నేరేడుచర్ల మండలంలోని మేడారం గ్రామంలో రూ. 40 లక్షలతో దేవాలయ పునర్నిర్మాణం, నేరేడుచర్లలోని వల్లంశెట్ల రమేష్‌బాబు వీధిలో రూ.5 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు, నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు- మన బడి కింద రూ.99 లక్షల 55వేల వ్యయంతో చేపడుతున్న నిర్మాణ పనులకు ఎమ్మెల్యే, ఎంపీ శంకుస్థాపన చేశారు. అనంతరం బడుగుల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్ని పొర్లుదండాలు పెట్టిన అధికారంలోకి రావడం జరగదన్నారు. అభివృద్ధిలో కేసీఆర్ ప్రభుత్వం పరుగులు పెడుతుందన్నారు.

నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు..

ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారన్నారు. శ్రీధర్ సమర్థవంతమైన నాయకుడన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి, వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, అంజిరెడ్డి, అనంత్ శ్రీనివాస్, శ్రీకాంత్, లింగయ్య, సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వేల కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

మఠంపల్లి : తాను ఎమ్మెల్యేగా గెలిచినాక కొద్ది కాలంలోనే హుజూర్‌నగర్ నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా గురువారం రాత్రి మండలంలోని రఘునాథపాలెంలో గల శ్రీకోదండ రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పఠాన్‌జానీబీ, మన్నెం శ్రీనివాసరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మజీదు కమిటీ చైర్మన్ హఫీజ్‌ఖాన్, సాముల పుల్లారెడ్డి, బాలసైదా, వెకటేశ్వరరావు, సైదిరెడ్డి, కొండలు తదితరులు పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం


బాధ్యతలు స్వీకరిస్తున్న చైర్మన్ శ్రీధర్

హుజూర్‌నగర్‌రూరల్ : దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయ నూతన ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం మిర్యాలగూడ డివిజన్ ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ ఈ.రమేష్ ఆధ్వర్యంలో నూతన చైర్మన్ గండు సైదులు, ధర్మకర్తలు బండ్ల పవన్, సురభి కుచేలుడు, ఆకుల గురవయ్య, గువ్వల రామకృష్ణ, మట్టపల్లి, అంజమ్మ ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, ఆలయ ఈఓ, సర్పంచ్‌లు షేక్ సలీమారంజాన్, కీత జయమ్మధనమూర్తి, ఉపసర్పంచ్ శీలం ఆదేమ్మ, ఎంపీటీసీలు ముడెం గోపిరెడ్డి, చీకూరి రాజారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, అలీపాషా, వీరయ్య, పరుశురాం, అయోధ్య, వెంకటి, సైదులు, కనకయ్య, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, భక్తులు పాల్గొన్నారు.

డ్రా పద్ధతిలో 80 మంది ఎంపిక


డ్రా తీస్తున్న ఆర్డీఓ కిశోర్‌కుమార్

మునగాల : మండలంలోని ఆకుపాముల, కలకోవ గ్రామపంచాయతీల పరిధిలో గల 80 డబుల్ బెడ్ రూం ఇళ్లకు శుక్రవారం కోదాడ శివారులో గల లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో కోదాడ ఆర్డీఓ ఎల్.కిశోర్‌కుమార్ డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. కలకోవలో గల డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం 65 మంది దరఖాస్తు చేసుకోగా రిజర్వేషన్ ప్రకారం 40 మందిని డ్రా పద్ధతిలో ఎంపిక చేశారు. ఆకుపాములలో నిర్మించిన 40 ఇళ్లకు 75 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా డ్రా పద్ధతిలో 40 మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్లు జవహర్, శ్రీనివాసశర్మ, ఆర్‌ఐ రాధారెడ్డి, సీఐ పి.ఆంజనేయులు, ఎస్‌ఐలు, సర్పంచ్‌లు కొంపెల్లి సుజాత, కేసగాని వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ గన్నా భవాని, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అవకతవకలు జరిగాయి

ఆకుపాములలో డబుల్ బెడ్ రూం ఇళ్లకు జరిగిన లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్‌గౌడ్ ఆరోపించారు. శుక్రవారం అర్హులైన లబ్ధిదారులతో కోదాడ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ఎకరం, రెండు ఎకరాలు, ఇల్లు ఉన్న వారికి అధికారులు ఇళ్లు కేటాయించారని ఆరోపించారు. అర్హులైన లబ్ధిదారులను తిరిగి ఎంపిక చేయాలని ఆర్డీఓకు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు తిరిగి దరఖాస్తు చేసుకుంటే పరిశీలిస్తామని, లబ్ధిదారుల ఎంపికలో అనర్హులు ఉంటే తొలగిస్తామని ఆర్డీఓ ఎల్.కిశోర్‌కుమార్ హామీ ఇవ్వడంతో లబ్ధిదారులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో బాధిత లబ్ధిదారులు బాలెబోయిన సరిత, కేసగాని కనకమ్మ, పోలంపల్లి గుర్వమ్మ, పోలంపల్లి జానమ్మ, శివలీల, దాసరి పద్మ, పోలంపల్లి పద్మ, మహాలక్ష్మి, కోటమ్మ, గుర్వమ్మ, మాధూరి, ఉష, బీసీ విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఇళ్ల ఎంపికలో అక్రమాలు

కలకోవ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ఎంపికలో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయిని సీపీఎం మండల కమిటీ సభ్యుడు మండవ వెంకటాద్రి ఆరోపించారు. శుక్రవారం గ్రామంలోని సీపీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కోదాడలో ఎంపిక చేయడం వెనుక అధికార పార్టీ హస్తం ఉందని ఆరోపించారు. ఆర్డీఓ, తహసీల్దార్‌లు అధికార పార్టీకి ఉపయోగపడే విధంగా ఎంపిక చేశారన్నారు. తిరిగి గ్రామంలో ప్రజల సమక్షంలో డ్రా పద్ధతిన ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు ఇరుగు నిరంజన్, సాల లింగయ్య పాల్గొన్నారు.

ట్యాంక్ మరమ్మతులు చేపట్టాలి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని గోవిందపురం కాలనీలో ప్రజాదనం కోటి రూపాయలతో నిర్మించిన నీళ్ల ట్యాంక్ నిరుపయోగంగా మారిందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, కౌన్సిలర్లు కస్తాల శ్రవణ్‌కుమార్, బొల్లెద్దు ధనమ్మ జైలు, టి రాజానాయక్, కోతి సంపత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ట్యాంక్ వద్ద నిరసన తెలిపి మాట్లాడారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ట్యాంకును నిర్మించడంతో నీటి సరఫరా జరగడం లేదన్నారు. దీంతో కాలనీ వాసులకు నీటి తంటాలు తప్పడం లేదన్నారు. వేసవికాలం నీటి కష్టాలు తొలగించేందుకు ట్యాంకు మరమ్మతులు చేపట్టి తాగునీరు సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.నాగరాజు, కె.వెంకటేశ్వర్లు, కె.పుల్లయ్య, బెంజిమెన్, కోటమ్మ, కార్తీక్, పున్నయ్య, జి.రాములు, డి.రాములు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రారంభం

నడిగూడెం : మండల పరిధిలోని కరివిరాలలో శుక్రవారం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ యాతాకుల జ్యోతి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ, డాక్టర్.అనిత, ఎంపీడీఓ ఎర్ర లింగారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు రణబోతు రమాదేవి, ఉప సర్పంచ్ కైగూరి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

హక్కులను కాపాడుకోవాలి

నేరేడుచర్ల : ప్రతిఒక్కరూ తమ హక్కులను కాపాడుకోవాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 5వ వార్డు నర్సయ్యగూడెంలో గల ఎస్సీ కాలనీలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎదుటి వ్యక్తిని కించపరిచే విధంగా మాట్లాడటం, దాడి చేయడం వంటివి చేస్తే రక్షణ కోసం అధికారులను ఆశ్రయించవచ్చన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అలక సరిత, ఆర్‌పీ జనార్దన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

దిర్శించర్లలో..

మండలంలోని దిర్శించర్లలో జరిగిన పౌరహక్కుల దినోత్సవంలో ఆర్‌ఐ ప్రవీణ్‌కుమార్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలన్నారు. గ్రామ కార్యదర్శి రమాదేవి, ప్రజలు పాల్గొన్నారు.

అసమానతలు లేని సమాజం నిర్మించాలి

నడిగూడెం : అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కాగితరామచంద్రాపురంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో ఆమె మాట్లాడారు. ప్రతిఒక్కరికి ఆత్మగౌరవంతో కూడిన నడవడిక ఉండాలన్నారు. సమావేశంలో ఎస్‌ఐ పి.ఏడుకొండలు, సర్పంచ్ మంచికంటి వెంకటరెడ్డి, ఎంపీడీఓ ఎర్ర లింగారెడ్డి, ఆర్‌ఐ గోపాలకృష్ణ, ఏపీఎం రామలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన బాలనాగమ్మ నాటకం


బాలనాగమ్మ నాటకం పదర్శిస్తున్న కళాకారులు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని చెక్‌పోస్ట్ వీధిలో స్థానిక శంభులింగేశ్వరస్వామి నాట్య కళామండలి అధ్యక్షుడు పోశం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల సీనియర్ రంగస్థల కళాకారులు గురువారం రాత్రి నుంచి శుక్రవారం తెల్లవారు జాము వరకు ప్రదర్శించిన చారిత్రక, జానపద, పౌరాణిక, పద్యనాటకం అలనాటి బాలనాగమ్మ నాటకం ప్రేక్షకులను విశేషంగా అలరించింది. తెలంగాణ, ఆంధ్రా ప్రాంతానికి చెందిన సీనియర్ రంగస్థల కళాకారులు ఆద్యంతం ఆలరింపజేశారు. మాయల ఫకీరు, కార్యవర్ధి, బాలవర్ధి, బాల నాగమ్మ, హాస్యం పులిరాజు, తిప్పడు, తలాచిరాముడు, సంగు, లచ్చి, మంజరిల పాత్రలతో పాటలు, పద్యాలతో రంజింపజేశారు. అనంతరం నిర్వాహకులు కళాకారులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాకారులు షేక్ సైదులు, బీవీ రామారావు, బత్తిని ధర్మయ్యగౌడ్, నజీర్, కొండలు, నంది అవార్డు గ్రహీతలు శివ, శంకరాచారి, కృష్ణారావు, రాంబాబు, అశ్విని, శాంతి, హార్మోనిస్ట్ వినాయక రాజు, రమేష్, ప్రసాద్, మేకప్ శ్రీనివాసులు, నటశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం


నడిగూడెం : ఆర్థికసాయం అందజేస్తున్న చేయూత ఫౌండేషన్ సభ్యులు


మోతె: బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న ఉపాధ్యాయులు

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన గ్రామ పంచాయతీ కామాటీ లంజపల్లి లింగయ్య (45) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం నడిగూడెంకు చెందిన చేయూత ఫౌండేషన్ సభ్యులు రూ.10 వేల ఆర్థికసాయాన్ని మృతుని కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు మామిడి రామకృష్ణ, మేకల శ్రీను, పోలెపోయిన వీరబాబు, పండిటి నవీన్‌కుమార్, నమృత్ పాల్గొన్నారు.

మోతె : మండలంలోని రాంపురం తండాకు చెందిన ఓర్సు రాయుడు - దేవి దంపతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శుక్రవారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూ.25 వేల ఆర్థికసాయాన్ని మృతుల పిల్లల పేరున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంగోతు నాగునాయక్, ఎంపీటీసీ కవితామోహందర్, ఉపాధ్యాయ నాయకులు చింతరెడ్డి వీరారెడ్డి, బండి పాపిరెడ్డి, పల్లె అనిల్, అనిల్‌కుమార్, ఎల్ శీనయ్య, దామళ్ల నరేందర్, సాయిశ్యాం, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని కాల్వపల్లితండాలో భూక్యా లచ్చీరాం అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. స్థానిక మాజీ ఎంపీటీసీ భూక్యా నాగూనాయక్ శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందించాడు. కార్యక్రమంలో రంగానాయక్, స్థానికులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత



విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న కొల్లు రామతులసి

అనంతగిరి : మండల పరిధిలోని త్రిపురవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు కొల్లు రామతులసి శుక్రవారం పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా రామతులసిని హెచ్‌ఎం శ్రీనివాసరావు సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

హుజూర్‌నగర్ : జనని చిల్డ్రన్స్ ట్రస్ట్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు ప్రవంతి, జ్యోతి, బాబురావు, హాస్పిటల్ సూపరింటెండెంట్ కరుణాకర్, డాక్టర్ నక్క రవికుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగయ్యకు సన్మానం


నాగయ్యను సన్మానిస్తున్న అమరేందర్‌రెడ్డి

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి కేవీకే సపోర్టింగ్ స్టాఫ్ యడవల్లి నాగయ్య- చెన్నమ్మ దంపతులను శుక్రవారం కేవీకే సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేవీకే సంస్థ డైరెక్టర్ ఘంటా అమరేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. నాగయ్య సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త బి.లవకుమార్, శాస్త్రవేత్తలు, ప్రముఖులు మావెట్టి శ్రీహరి, మేకల శోభన్‌బాబు, నారాయణ, సైదులు, కృష్ణ, ఏడీఈ వెంకటేశ్వర్లు, ఆర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ సమావేశాన్ని బహిష్కరించిన కౌన్సిలర్లు


మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కౌన్సిలర్లు

హుజూర్‌నగర్ : మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన బడ్జెట్ సమావేశాన్ని పలువురు కౌన్సిలర్లు బహిష్కరించి కార్యాలయం ముందు కూర్చుని నిరసన తెలిపారు. కమిషనర్ శ్రీనివాసరెడ్డిని కార్యాలయం లోనికి వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని లేఅవుట్ స్థలాలను పరిరక్షించాలని, అక్రమంగా కుంటల పద్ధతిలో రిజిస్ట్రేషన్లు చేయిస్తున్న రియల్టర్లపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వాన్ని మోసం చేస్తూ ఒక డీటీసీపీ నెంబర్‌ను వేరే వెంచర్‌కు కేటాయించి రిజిస్ట్రేషన్ చేస్తున్న వెంచర్‌ను నిషేధిత జాబితాలో పెట్టాలని డిమాండ్ చేశారు. పరిశీలించి చర్యలు తీసుకుంటానని కమిషనర్ హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల వీరయ్య, కస్తాల శ్రవణ్, కోతి సంపత్‌రెడ్డి, డి.రాజానాయక్, వెల్దండ సరిత, వేముల వరలక్ష్మి, బొల్లెద్ద ధనమ్మ, కారింగుల విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఆదాయం, ఖర్చు సమానం..

బడ్జెట్ సమావేశంలో ఆదాయ వ్యయాలను కమిషనర్ చదివి వినిపించారు. ఆదాయ వ్యయాలు సమానంగా ఉన్నట్లు చెప్పారు. మున్సిపాలిటీకి వివిధ రూపాలలో రూ.2786.30 లక్షల ఆదాయం రాగా రూ 2786.30 లక్షల ఖర్చు ఉన్నట్లు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జె.నాగేశ్వరరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కోదాడ మున్సిపల్ బడ్జెట్ ఆమోదం


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష

కోదాడరూరల్ : కోదాడ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని చైర్‌పర్సన్ వనపర్తి శిరీషాలక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బడ్జెట్ సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టణ పరిధిలోని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైన్‌లు, కాజ్‌వేలు వంటి మౌలిక వసతుల పనులను పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను తీర్మాణించారు. 2023- 24 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆదాయం రూ.40.18 కోట్లు కాగా వ్యయం రూ.40.18 కోట్లుగా, 2022- 23 ఆర్థిక సంవత్సరానికి గానూ సవరించిన బడ్జెట్ అంచనా ఆదాయం రూ.35.40 కోట్లు కాగా వ్యయం కూడా రూ.35.40 కోట్లకు బడ్జెట్ ఆమోదిస్తూ తీర్మాణించారు. కార్యక్రమంలో కమిషనర్ మహేశ్వరరెడ్డి, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు అండగా సహకార సంఘాలు

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్


నడిగూడెం: వల్లాపురంలో గోదాము నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్య

నడిగూడెం : రైతులకు సహకార సంఘాలు అండగా ఉన్నాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వల్లాపురంలో నడిగూడెం సహకార సంఘం మహాజన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వాల హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యం అయ్యాయని ఆరోపించారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార సంఘాలు బలోపేతమయ్యాయన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.35 లక్షల వ్యయంతో చేపట్టిన గోదాము నిర్మాణ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం చైర్మన్ పుట్టా రమేష్, ఎంపీపీ యాతాకుల జ్యోతి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కాసాని వెంకటేశ్వర్లు, పాలకవర్గం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

సమన్వయంతో రైతులకు మరిన్ని సేవలు


కోదాడరూరల్: మాట్లాడుతున్న కాపుగల్లు పీఏసీఎస్ చైర్మన్ నంబూరి సూర్యం

కోదాడరూరల్ : రైతులు, పాలకవర్గ సభ్యుల సమన్వయంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని, రైతులకు మరిన్ని సేవలు అందిద్దామని కాపుగల్లు పీఏసీఎస్ చైర్మన్ నంబూరి సూర్యం అన్నారు. శుక్రవారం స్థానిక సంఘం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మహాజన సభలో ఆయన మాట్లాడారు. సంఘం సభ్యులకు రూ.30 వేల నుంచి లక్ష రూపాయల వరకు వ్యక్తిగత రుణాలు అందజేస్తామని తెలిపారు. గత పాలకవర్గంలో కొందరికి ధాన్యం డబ్బులు రావాల్సి ఉందని, అవి కలెక్టర్ వద్ద ఆగిపోయాయని వాటిని కూడా త్వరలోనే తీసుకొచ్చి రైతులకు అందజేసే ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రమేష్, వీరబాబు, వీరయ్య, లక్ష్మీనర్సయ్య, వెంకటేశ్వర్లు, సులోచన, ఆదినారాయణ, రోశయ్య, అచ్చమ్మ, సీఈఓ జానివియా, రైతులు ఉన్నారు.

రైతుల సహకారంతో..

చిలుకూరు : రైతుల సహకారంతోనే సంఘం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధి చెందుతుందని ఆ సంఘం చైర్మన్ అలసకాని జనార్దన్ అన్నారు. శుక్రవారం చిలుకూరు ప్రాథమిక సహకార సంఘంలో జరిగిన సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం సీఈఓ చిలువేరు లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

నారాయణపురంలో..

మండలంలోని నారాయణపురం ప్రాథమిక సహకార సంఘంలో శుక్రవారం సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సీఈఓ సాకి బాబు, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

సభ్యులు కృషి చేయాలి

మునగాల : మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి పాలకవర్గంతో పాటు సభ్యులు కృషిచేయాలని సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ కోరారు. శుక్రవారం సొసైటీ అధ్యక్షుడు ఆయన అధ్యక్షతన సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన మహాజన సభలో ఆయన మాట్లాడారు. సొసైటీలో స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు కలిపి సభ్యులకు రూ.6.32 కోట్ల రుణాలు అందచేసినట్లు వివరించారు. సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ బేతం చెన్నారెడ్డి, డైరెక్టర్లు దేవరం వెంకటరెడ్డి, ఉప్పుల మట్టారెడ్డి, దేవినేని వీరభద్రరావు, కాసర్ల సక్కుబాయమ్మ, రామనర్సయ్య, మోహన్ రెడ్డి, చంద్రు, రాజశేఖర్‌రెడ్డి, అరుణ, సీఈఓ బసవయ్య, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులతో ఉపాధ్యాయులు


మఠంపల్లి : మండలంలోని కొత్తదొనబండతండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మి, ఎస్‌ఎంసీ చైర్మన్ రవి, హెచ్‌ఎం కరుణశ్రీ, ఉపాధ్యాయులు అబ్దుల్‌మజీద్, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం


రఘునాథపాలెంలో విద్యుత్ ప్రభను ప్రారంభిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు

మఠంపల్లి : రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని డీసీసీబీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, టీపీసీసీ అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం రాత్రి మండలంలోని రఘునాథపాలెంలో శ్రీరామనవమి వేడుకలలో భాగంగా కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభనుప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్, మాజీ ఎంపీపీ తిరుమలశెట్టి అప్పయ్య, యాదగిరి కోటయ్య, బొబ్బా రవీందర్‌రెడ్డి పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు రామచంద్రయ్య, బాబునాయక్, జమీల్, పున్నయ్య, సామేలు, అచ్చయ్య, భద్రారెడ్డి, నాగులుమీరా, అప్పారావు తదితరులున్నారు.

కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న కేంద్రం


మేళ్లచెరువు : ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం, రైతు సంఘం నాయకులు

మఠంపల్లి/గరిడేపల్లి/మేళ్లచెరువు : కార్పొరేట్ సంస్థలకు మోదీ ప్రభుత్వం కొమ్ముకాస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు ఆరోపించారు. ఏప్రిల్ 25న చేపట్టే చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదానికి శుక్రవారం సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మఠంపల్లి, గరిడేపల్లి, మేళ్లచెరువు మండల కేంద్రాల్లో నిర్వహించిన ప్రచార యాత్రలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోతు బాలునాయక్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి, నాయకులు పాండునాయక్, శీలం శ్రీను, హుస్సేన్, జగన్మోహన్‌రెడ్డి, రన్‌మియా, షేక్ యాకుబ్, గుంజ వెంకటేశ్వర్లు, సైదులు, వెంకన్న తదితరులున్నారు.